

రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయసునీత, ఎమ్మెల్యే నారాయణరెడ్డి తదితరులు

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

మార్కాపురం, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని, ఈ విషయంపై ప్రజల్లో అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం.విజయసునీత అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయం వద్ద నుంచి 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఎం.విజయసునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్, ఎఫ్ఆర్ఓ ఎస్. పిచ్చిరెడ్డి, డీఎస్పీ నాగరాజుగౌడ్, అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీల్లో పనులు వేగవంతం చేయండి: వెలిగొండ పునరావాస కాలనీల్లో పనులను అధికారులు వేగవంతం చేయాలని.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు దేవాలయాలు, చర్చిలు, ఈద్గాలు, అంగన్‌వాడీ, వైద్యశాలల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అనంతరం సామాజిక అవసరాలకు ఉపయోగపడే నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని చెప్పారు. ప్రాజెక్టు ఎస్ఈ అబూతలీం, కనిగిరి ఆర్డీవో అజయ్‌కుమార్, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

11 నుంచి రాజ్యలక్ష్మీదేవి నవరాత్రి ఉత్సవాలు



మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 11వ తేదీ ఆదివారం నుంచి మార్కాపురం ఐవేటల్లు శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో వెలసిన శ్రీరాజ్యలక్ష్మీ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో 11వ తేదీ ఆదివారం రాజ్యలక్ష్మీ అలంకారం, సోమవారం ఆదిలక్ష్మీ, మంగళవారం ధనలక్ష్మీ, బుధవారం ధాన్యలక్ష్మీ, గురువారం గజలక్ష్మీ, శుక్రవారం విద్యాలక్ష్మీ, శనివారం సంతాన లక్ష్మీ, ఆదివారం వీరలక్ష్మీ, సోమవారం విజయలక్ష్మీ అలంకారాల్లో అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. 20వ తేదీ మంగళవారం శమీపూజ, పారేట, నగరోత్సవం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.



మంత్రి సత్యప్రసాద్‌ను కలిసిన రాష్ట్ర వీఆర్వో సంఘం కోశాధికారి రంగయ్య

సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ మంత్రికి వినతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని బుధవారం రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను రాష్ట్ర వీఆర్వోల సంఘం నాయకులు కలిసి విన్నవించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మంత్రి వీఆర్వోల సమస్యలపై సానుకూలంగా స్పందించారని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి వై.పి.రంగయ్య తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆయేషా మృతి కేసులో దర్యాప్తు ముమ్మరం

దర్శి, న్యూస్‌టుడే: దర్శికి చెందిన దుస్తుల వ్యాపారి రహమత్ బాషా కుమార్తె ఆయేషా మృతి కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. సీఐ నాగమల్లేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్సై ఏడుకొండలు కేసును విచారిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన ఆయేషా ఎన్ఎస్‌పీ తాగునీటి చెరువు వద్ద కాలువలో మంగళవారం శవమై కనిపించడంతో మృతిపై ఆమె తండ్రి పలు అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. దర్శి ప్రభుత్వ వైద్యశాలలో ఆయేషా మృతదేహానికి బుధవారం శవ పరీక్ష నిర్వహించారు. ఆమె ఫోన్ కాల్ లిస్టుతో పాటు, ఇతర వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఒంగోలులో ఆమె డిగ్రీ చదివిన సమయంలో ఉన్న స్నేహితులు, ఇతర పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తే కేసులో కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank — ALLAHABAD

గుంటూరు (బ్రాంచి), డోర్ నెం.10-1-1, 1వ లైను, సాంబశివపేట, వాజీపేటర్, గుంటూరు జిల్లా, ఫోన్: 0863-2220804, 6309872180

APPENDIX-IV-A [See provison to rule 8(6) / 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ "సెక్యూరిటీ ఇంటరెస్ట్" చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / 9(1) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

1) ఋణగ్రహీత: M/s. విజయలక్ష్మి ట్రేడర్స్ యజమాని, శ్రీ గుజ్జుల వెంకట సత్యనారాయణ (ఋణగ్రహీత), 2) శ్రీ గుజ్జుల వెంకట సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (హామీదారు), 3) శ్రీమతి గుజ్జుల శారద, భర్త: వెంకట సత్యనారాయణ (హామీదారు), 4) M/s. విజయ త్రిపుర కోల్డ్ స్టోరేజ్-భాగస్వామ్య సంస్థ (హామీదారు/తనఖాదారు) ఐ తేత సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన ఇండియన్ బ్యాంక్, గుంటూరు బ్రాంచి ద్వారా ఫోంబిన చిరునా పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.07.10.2026 తేదీనాటికి రూ.6,15,76,716.00 (అక్షరాల ఆరు కోట్ల పదిహేను లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే) మరియు నిబంధనల మేరకు ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటర్) గుంటూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి ద్వారా తీసుకోబడిన అన్ని పేర్కొన్న అప్పుల సెక్యూరిటీల కొరకు ది.28.10.2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటర్‌చే విక్రయించబడును ఋణగ్రహీత(లు), హామీదారు(లు), తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియపరచడమైనది.

ఇ-వేలం విధానం ద్వారా విక్రయించబడనున్న ఆస్తి యొక్క వివరాలు క్రింద పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క పూర్తి వివరములు

తనఖాపెట్టిన ఆస్తులు: డాక్యుమెంట్ నెం.13359/2020 కి సంబంధించి: ప్రకాశం జిల్లా, జరుగుమల్లి ఎస్.ఆర్.ఓ., త్రిపురాంతకం మండలం, ... దూపాడు గ్రామంలో డి.నెం.290/2 లో ఎకరా 0.15 సెంట్లు మరియు డి.నెం. 291 కు సబ్ డివిజన్ అయిన డి.నెం. 291/1A లో ఎకరా 2.85 సెంట్లు మొత్తం ఎకరా 3.00 ఎకరాల విస్తీర్ణం గల భూమి. దీని మొత్తం విస్తీర్ణం 14,520 చదరపు గజాలు. దీనికి సరిహద్దులు: తూర్పు: మందగిరి రాజేశ్వర, దక్షిణం: రోడ్డు మరియు కోల్డ్ స్టోరేజ్, పడమర: గిలక పెద్దన్న, గిలక నాగయ్య మరియు కోల్డ్ స్టోరేజ్, ఉత్తరం: వందా యోగయ్య, గిలక బక్కయ్య.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంకులో తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వుధర	రూ.2,67,16,000.00 (అక్షరాల రెండు కోట్ల అరవై ఏడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే)
బయానా మొత్తం	రూ.26,71,600.00 (అక్షరాల ఇరవై ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000.00 (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 28.10.2026, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB7381258547A

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి ఫోన్ నెం. 8291220220. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసిందిగా సలహా ఇవ్వడమైనది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వ్యక్తులు: 1) శ్రీ ఆర్.మురళీ మోహన్ రెడ్డి (బ్రాంచి మేనేజర్), మొబైల్: 6309872180.

తేది: 07.10.2026, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

అరుదైన వృక్షాలకు ఆలవాలం

❖ అంతరించిపోతున్న మొక్కల సంరక్షణ ❖ వై.పాలెం ఆలయంలో 26 రకాలు



రుద్రాక్ష మొక్క

మానవ పరిణామంలో వృక్ష సంపద మేలు మరువలేనిది. ఎన్నో అరుదైన, ఔషధ గుణాలున్న మొక్కలు నేడు అంతరించిపోతున్న దశకు చేరుకున్నాయి. పూజలు, హోమాల్లో వాడే చెట్లతో పాటు.. దేవతలకు ఇష్టమైనవిగా పవిత్రంగా భావించే జాతులు ఎక్కువ అరుదుగా కనిపిస్తున్నాయి. ఇలాంటి కొన్ని జాతులను వై.పాలెంలోని పురాతనమైన వృక్షాల మల్లికార్జున స్వామి ఆలయంలో సంరక్షిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వీటిని పెంచుతున్నారు. వీటన్నిటికీ ప్రత్యేకంగా బిందు సేద్యం పరికరాలు ఏర్పాటు చేశారు.

- న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

అత్యంత పవిత్ర వృక్షంగా భావించే కదంబ వృక్షం అంతరించి పోయే దశకు చేరుకుంది. కాశీ క్షేత్రం తర్వాత త్రిపురాంతకంలోని అమ్మవారి ఆలయం వద్ద వీటి సంఖ్య ఎక్కువగా ఉండేది. ఇక్కడి అమ్మవారిని కదంబవాసినిగా పిలుస్తారు. కాలక్రమంలో ఇక్కడున్న చెట్లన్నీ అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. దీనికున్న ప్రాముఖ్యత దృష్ట్యా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వీటిని సంరక్షిస్తున్నారు. త్రిపురాంతకం నుంచి కొన్ని మొక్కలను సేకరించి దిన వై.పాలెం ఆలయ నిర్వాహకులు ఇక్కడి వేదిక పరిసరాల్లో నాటి పెంచుతున్నారు. ఇక్కడి సైతం తీసుకొచ్చి ఆ మట్టిలోనే నాటారు. దీంతో ఇరవై దాకా బతికాయి.

❖ శివుడికి ఇష్టమైన పుష్పాల్లో నాగలింగం ఒకటి. ఈ చెట్టు చాలా అరుదుగా శ్రీశైలం వంటి క్షేత్రాల్లో కనిపిస్తుంది. అలాంటి ఈ మొక్కలను నాటి జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇవి ఆరు మొక్కలు పెరుగుతున్నాయి.

❖ ఆయుర్వేద, గృహాల్లో చేసే హోమాల్లో మోదుగ చెట్టు బెరడు, కాండం వాడడం విశిష్టత. ఆక్కడ కూడా కనిపించే ఈ వృక్షాలను ఇక్కడ నాటారు. ❖ ప్రత్యేకమైన ప్రదేశాల్లోనే పెరిగే రుద్రాక్ష చెట్లను సైతం ఆలయం పక్కన వేశారు. నిత్య పర్యవేక్షణతో తెగుళ్లు బారిన పడకుండా చూస్తున్నారు.



మోదుగ చెట్టు



కదంబ మొక్క

నిత్యం పర్యవేక్షణ

పున్నాగ, సంపెంగ, తెల్లమద్ది, మారేడు, జువ్వి, జమ్మి, వరగోగు మాను, తెల్లజిల్లేడు, నెమలినార, ఉసిరి, నేరేడు, వెలగచెట్టు, మామిడి, సపోట, నెమలినార, కానుగ, మర్రి, రావి తదితర జాతులను పెంచుతున్నారు. ఓ ప్రత్యేకమైన ప్రదేశంలో నవగ్రహాలకు సమర్పించే నవగ్రహ మొక్కలు నాటారు. ఇక్కడి వాతావరణానికి తట్టుకుని ఇప్పటివరకు ఇవి పెరుగుతున్నాయని కమిటీ సభ్యుడు సత్యనారాయణరెడ్డి తెలిపారు. నిత్యం పర్యవేక్షిస్తూ తెగుళ్లు, ఇతర వాతావరణ మార్పులకు తగ్గట్టు మార్పులు చేస్తున్నట్టు వివరించారు. మరో నాలుగైదేళ్లలో ఆలయం చుట్టూ అరుదైన వృక్ష జాతులు ఆధ్యాత్మిక శోభను పెంచుతాయని పేర్కొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు నిధులు కేటాయించండి



పురపాలకశాఖ మంత్రి నారాయణకు సమస్యలను విన్నవిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో గిద్దలూరులో భూగర్భ జలాలు అడుగంటి నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, నివారణకు అదనపు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి బుధవారం పురపాలకశాఖ మంత్రి నారాయణను విజయవాడలో కలిసి విన్నవించారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. గిద్దలూరు మున్సిపాలిటీలో హ్యామ్ నిధులు రూ.30 కోట్లతో త్వరితగతిన పనులు చేపట్టేలా చొరవ తీసుకోవాలని కోరారు.

నేడు మార్కాపురంలో కిసాన్ మేళా

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల విజ్ఞానాభివృద్ధి కోసం గురువారం జిల్లా కేంద్రం మార్కాపురంలోని మార్కెట్ యార్డులో కిసాన్ మేళా-2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.బాలాజీ నాయక్ తెలిపారు. వ్యవసాయశాఖతో పాటు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మేళాలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు వంటి విషయాలపై అవగాహన కార్యక్రమాలు, రైతుల తమ సందేహాలను నేరుగా నివృత్తి చేసుకునేందుకు రైతులు-శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శివన్నారాయణ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శివన్నారాయణ కోరారు. పెద్దదోర్నాలలో లబ్ధిదారులు ఏర్పాటు చేసిన స్త్రీనిధి రుణాల యూనిట్లను బుధవారం ఆయన పరిశీలించారు. పరుపుల తయారీ, అరటి పండ్ల శీతలీకరణ, బిర్యానీ పాయింట్లను ఆయన చూశారు. వాటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన వారికి వివరించారు. మార్కాపురం జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.228 కోట్లు రుణం అందిస్తున్నామన్నారు. 12,585 మందికి ఇవ్వాలనే లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఇప్పటి వరకు 12,505 మంది అర్హులను గుర్తించి వారిలో 6,780 మందికి రుణం ఇచ్చామన్నారు. మిగిలిన వారికి మార్చిలోపు అందిస్తామన్నారు. దోర్నాల మండలానికి రూ.10 కోట్లు మంజూరు చేశామన్నారు. ఆ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట స్త్రీనిధి ఏజీఎం చిన్నబుల్లెయ్య, మేనేజర్ శ్రావణిబాయి, ఏపీఎం మోహనరావు, సీసీ ఆశీర్వాదం తదితరులు ఉన్నారు.

కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం మేలైన మార్గం



సదస్సులో ప్రసంగిస్తున్న జిల్లా జడ్జి సత్యానంద్

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వ న్యాయవాదులకు, కేసులు పంపించే న్యాయమూర్తులకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం బుధవారం జిల్లా కోర్టులో నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.సత్యానంద్ మాట్లాడుతూ.. ఇరుపక్షాల కక్షిదారులతో కేసులోని లోతుపాతులను చర్చించి పరిష్కార మార్గాలను సూచించటంలో మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఇరుపక్షాల కక్షిదారులు సానుకూల వాతావరణంలో రాజీపూర్వకంగా కేసులు పరిష్కరించుకుంటే సత్వర న్యాయం అందుతుందన్నారు. మధ్యవర్తిత్వ శిక్షకులు ఎస్.అంజాచలం మధ్యవర్తిత్వ ప్రక్రియ, కక్షిదారుల మధ్య వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించటంలో ప్రాధాన్యం, న్యాయస్థానాల ద్వారా న్యాయమూర్తులు మధ్యవర్తిత్వ కేంద్రానికి కేసులు పంపే విధానాన్ని వివరించారు. పరిష్కారంలో పాటించాల్సిన మార్గదర్శకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు టి.రాజ్యలక్ష్మి, పి.లలిత, ఎ.పూర్ణిమ, జి.దీనా, కె.శ్యాంబాబు, కె.వైజు, ఎ.పల్లవి, సీహెచ్ రామకృష్ణ, ఎస్.కోమలవల్లి, వి.వెంకటేశ్వర్లు, జె.కృష్ణప్రియ, మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో మద్యం దుకాణాలకు లాటరీ

మార్కాపురం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో గురువారం ఉదయం 8 గంటలకు ఖాళీగా ఉన్న మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి సమక్షంలో లాటరీ నిర్వహించేందుకు లాటరీ తీస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారి షేక్ ఆయేషా బేగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఖాళీగా ఉన్న 21 మద్యం దుకాణాలకు గానూ తొమ్మిది దుకాణాలకు వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నారని, వాటిని కేటాయించేందుకు లాటరీ తీస్తున్నట్లు ఆమె చెప్పారు. కలెక్టర్ ఎం.విజయసునీత చేతుల మీదుగా లాటరీ తీస్తారని పేర్కొన్నారు.

వివాహిత దారుణ హత్య

❖ తానూ పొడుచుకుని నిందితుడి ఆత్మహత్యాయత్నం

❖ అతనికి ఇటీవలే మరో మహిళతో వివాహం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే: సూర్యారావుపేట

నెల రోజుల కిందటే పెళ్లి చేసుకున్నాడు. 16 రోజుల పండగ కోసం భార్య పుట్టింటికి వెళ్లింది. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళను మట్టుపెట్టాడు. భార్యతో సఖ్యత కాపురం చేయలేక మదనపడ్డాడు. తనతో సంబంధాన్ని కొనసాగించేందుకు నిరాకరిస్తున్న మహిళను కత్తితో విచక్షణారహితంగా నరికి.. తానూ పొడుచుకుని రైవస్ కాలువలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చుట్టుపక్కల వారు చూసి ఆతడిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం మేరకు వివరాలివి.

❖ అడ్డుకు దిగిన ఆమెను లోబర్చుకుని..

విజయవాడ దుర్గాగ్రహారం ప్రాంతానికి చెందిన నాగరాజు (31) ఏసీ తరగతి చదివాడు. తండ్రి మూడేళ్ల కిందట చనిపోయాడు. తల్లి, సోదరుడితో కలిసి ఉంటున్నాడు. ఫునుగులు వేసే బండి వద్ద పనిచేస్తుంటాడు. మార్కాపురం జిల్లాకు చెందిన వివాహిత కుటుంబం నాగరాజు ఇంట్లో మూడేళ్ల కిందట అద్దెకు దిగింది. ఈ క్రమంలో ఆమెను లోబర్చుకున్నాడు. నాగరాజుకు పెళ్లి సంబంధాలు చూస్తుండడంతో 3 నెలల కిందట ఇల్లు ఖాళీ చేశారు. పక్కనే ఉన్న దాబాలోకి మారారు.



నాగరాజు

❖ భార్యను ఇంటికి తీసుకురాకుండా..

నాగరాజుకు 35 రోజుల కిందట వివాహమైంది. ఇటీవల భార్య 16 రోజుల పండగకు పుట్టింటికి వెళ్లింది. భార్యను ఇంటికి తీసుకురాకుండా నాగరాజు ఒక్కడే ఉంటున్నాడు. భార్య వెళ్లిన దగ్గర నుంచి వివాహితను ఇంట్లోకి రావాలని బెదిరిస్తున్నాడు. తనతో సన్నిహితంగా మెలిగేందుకు ఒత్తిడి చేస్తున్నాడు. గ్రహించిన ఆమె నిరాకరించింది. పుట్టింటికి వెళ్లిన భార్యను తిరిగి తీసుకురాకుండా, ఫోన్ చేయకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. రెండు రోజుల కిందట నాగరాజు మామ ఆమెను తీసుకొచ్చి ఇంట్లో దింపారు. ఈ క్రమంలో పక్కింట్లో ఉన్న వివాహిత తన వద్దకు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. తనకు ఎవరో చేతబడి చేశారని మదనపడేవాడు.

❖ కాలువలోకి దూకి..

వివాహితను చంపి, తానూ ప్రాణం తీసుకోవాలని నిర్ణయించుకున్న నిందితుడు.. బుధవారం ఉదయం పక్క దాబాపైకి దూకి ఆమె ఇంట్లోకి చొరబడ్డాడు. ఒంటరిగా ఉన్న ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నించగా నిరాకరించింది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన నాగరాజు కత్తులతో విచక్షణారహితంగా పొట్ట, తలపై పొడవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం తానూ పొడుచుకున్నాడు. పక్కనే ఉన్న రైవస్ కాలువ వద్దకు వెళ్లి దూకాడు. రక్తపు మరకలతో నాగరాజు పరిగెత్తటం చూసిన స్థానికులు.. వెంటపడి కాలువలో దూకిన అతడిని పట్టుకున్నారు. ఒడ్డుకు చేర్చి చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ శస్త్రచికిత్స చేశారు. అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. వివాహిత మృతదేహానికి సమాచారం నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు. పాఠశాలకు వెళ్లిన వారికి తల్లి మరణించిందన్న విషయం తెలియదు. సాయంత్రం స్కూలు నుంచి రాగానే ఇంటి వద్ద హడావుడి చూసి కంగారుపడ్డారు. తల్లి మరణించిందని తెలుసుకుని కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు భర్త నాగరాజు చేసిన దురాగతాన్ని చూసిన అతని భార్య నిశ్చేష్టురాలైంది.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో/ కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 135, రిటైల్ లైవ్ - 162, చికెన్ విత్ స్కిన్ - 251, చికెన్ స్కిన్‌లెస్- 284

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లివ్వాలి


మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించాలని.. ఆ నిధులకు కోసం పోరాడాలని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం మార్కాపురంలో జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో పాటు, మార్కాపురం- కంభం రహదారిలోని పాడిఫామ్ వద్ద బహిరంగ సభను నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ.. 'జిల్లా ఏర్పాటు చేసి తొమ్మిది నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు జిల్లాకు అవసరమైన అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి రాలేదు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారానే జిల్లాలో ఉపాధి అవకాశాలు వస్తాయి. నేడు నిరుద్యోగ యువతకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు. జిల్లాలో కరవు తీవ్ర స్థాయిలో తాండవిస్తోంది. రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. వెలిగొండ ప్రాజెక్టు రైతులకు ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసింది' అని ఆయన అన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి, సీపీఎం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య, నాయకులు డి.కె.ఎం.రఫీ, గుమ్మా బాలనాగయ్య, టి.ఆదెయ్య, ఊసా రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, షేక్ ఖాదర్‌బాషా, కేశవరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, వేదికపై నాయకులు

రౌండ్‌టేబుల్ సమావేశం విజయవంతానికి పిలుపు

పొదిలి, న్యూస్‌టుడే: తౌషిక్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 9న మార్కాపురంలో జరిగే మైనార్టీ, దళిత, ప్రజా సంఘాల, రాజకీయపార్టీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు కోరారు. బుధవారం పొదిలిలో పలు ప్రజాసంఘాల నాయకులను కలిసి మద్దతు కోరారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో సమావేశమై మాట్లాడారు. మార్కాపురంలో ఆర్.ఆర్.ఫంక్షన్ హాలులో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పాల్గొంటారన్నారు. ఈనెల 12న చలో కలెక్టరేట్‌కు పిలుపునిస్తున్నట్లు చెప్పారు. సయ్యద్ తౌషిక్, ఆతని తల్లి మౌలాలి ఆత్మహత్యపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మార్పీఎస్ నాయకులు డి.వెంకటేశ్వర్లు, చిన్నమద్దిగ, వి.సురేష్, బెంజిమెన్, కిరణ్, లోకేష్బాబు నాయకులు ఎస్.చంద్రశేఖర్, సీపీఐ నాయకులు కె.వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు




మాట్లాడుతున్న డీపీఎం అమలకుమారి తదితరులు

పంటల వైవిధ్యం.. ప్రకృతి వ్యవసాయానికి బలం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతు పొలం వివిధ రకాల పంటలు, చెట్లు, పశుగ్రాసం, జీవన వనరులతో అడవిని తలపించేలా ఉండాలని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి సూచించారు. పంటల సాగుతో పాటు జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయవచ్చని ఆమె తెలిపారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో జిల్లా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇండో-జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ సహకారంతో తిరుపతి, నంద్యాల, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన రైతు శాస్త్రవేత్తలు, మెంటర్లకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల అమలు తీరు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రైతులకు అందుతున్న సాంకేతిక సహకారం తదితర అంశాలను డీపీఎం, రైతు శాస్త్రవేత్తలు, మెంటర్లు పరస్పరం చర్చించుకున్నారు. డీపీఎం భవాని రాజు, విజయలక్ష్మి, మునిరాజు, మౌనిక, ఓబులయ్య, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప అన్నారు. దోర్నాల మండలం మర్రిపాలెం చెంచు గిరిజన గూడెంలో మంగళవారం రాత్రి ఆయన పర్యటించారు. ఆశ్రమ పాఠశాలలో జరిగిన సమావేశంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.15 లక్షల చెక్కు పంపిణీ చేశారు. గిరిజన గూడెల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. అధికారులు సమన్వయంతో గూడెల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. చింతల చెంచు గిరిజన గూడెం నుంచి మర్రిపాలెంకు రహదారి అధ్వానంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఆయన దృష్టికి తెచ్చారు. ఐటీడీఏ పీవో శ్రీనివాసు నాయుడు, ఏపీవో సురేష్, తహసీల్దారు ఆశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో విజయ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న వెంకటప్ప, అధికారులు

EENADU e Classifieds

BUSINESS SERVICES

ఒంగోలు బంగారం కొనుగోలు: బంగారం తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నచో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

బంగారం బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నచో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 7989731043

DISTANCE EDUCATION

గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు CLISC, BA, B.Com, B.Sc, MSW, MLISC, MA, M.Sc, M.Com, MHRM, MBA & MCA కోర్సులకు అడ్మిషన్లు జరుగును సంప్ర: ✆ 98491 24970.

PERSONAL CLASSIFIEDS

LOST

పోయినది. ఉప్పలపాటి వెంకటేశ్వర్లురాజు (ఆధార్ నెం. 7473 4590 5927) S/o సుబ్బరాజు. నేను తేది: 05-10-26 న ఇంటి ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ నెం.1784/1990ను జెరాక్స్ తీసుకొను నిమిత్తం ... తిరుగుచుండగా ... పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 98666 40228

EDUCATION

GNM స్టాఫ్ నర్సు, B.Sc నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు. ... ప్రకాశం జిల్లా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ రామనగర్ 8వలైను, ఒంగోలు. సెల్: 92464 64452, 78933 96425.

REAL ESTATE

దసరా ఆఫర్: ఓపెన్ ప్లాట్ ప్రకాశం, పొదిలి మున్సిపాలిటీ ... 100గ॥లు. కేవలం రూ. 1,49,000/- మాత్రమే. 3 ఊళ్ల వెంచర్ ... ✆7396929808.

TO LET

ప్రకాశంభవనం ప్రక్కనేది కేరళ వైద్యాలయం ... ఇండిపెండెంట్ 2BedRoom పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సెల్: 95503 37243

JOBS

సులేఖ హెల్త్ మాల్యాగ్లోన్ మాస పత్రిక సేల్స్ ఎగ్జిక్యూటివ్ జిల్లావారీగా పెంపు ... టీచింగ్ రంగంలో ... ✆: 79978 89555

పామూరు, CSపురం మండలంలోని ఎంటర్ప్రైస్ ఆఫీసు నందు పనిచేయుటకు M/F కావలెను. ప్ర: ... సంప్ర: 89788 06999.

ఒంగోలు ప్రముఖ ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు 20-45లోపు Q: డిగ్రీ జీతం 15 వేల+ ఇన్సెంటివ్ సెల్: 83744 44414

SBI లోన్ నందు ఏజెంటుగా నియామకాలు జరుగుచున్నవి. వయస్సు 25 to 70సం॥ ఆర్హత 10వ తరగతి. సంప్ర: 83283 93718

SECURITY GUARDS

సెక్యూరిటీ ASOల / గార్డులు సింగరాయకొండ అర్హతా కావలెను. మంచి జీతము, భోజన వసతి కలదు. ✆ 99510 72170

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకొని పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు చెబుతున్న దేశా చేసేందుకు ... మా విధానాలకు సంబంధించినవి లేవు. ప్రకటనల దారులు సరుకు ... ఈనాడు సంస్థ ... బాధ్యత వహించదు.

అధిక వ్యయం లేకుండా... పురుషుల/స్త్రీల పెళ్లి సంబంధాలు, హాస్టళ్లు, కార్లు, ట్యూషన్స్ ... వివరాలకు: 97011 12824 ఒంగోలు 80087 09902 మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును.